క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: ఎస్‌ఎన్‌డీపీ పనులు, విద్యుత్ మరమ్మతుల కారణంగా మంగళవారం పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డివిజినల్ ఇంజినీర్ కే.రామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ సాయినగర్ ఫీడర్ పరిధిలోని కాలనీల్లో మధ్యాహ్నం 2.30 నుంచి 3.30 గంటల వరకు అలాగే 11కేవీ న్యూనాగోలు, సమతాపురి, ఆదర్శనగర్, మమతానగర్ ఫీడర్ల పరిధిలోని కాలనీల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

ఆశ్రమానికి మతిస్థిమితం లేని వ్యక్తి



అనాథ ఆశ్రమ సిబ్బందికి వ్యక్తిని అప్పగిస్తున్న పోలీసులు

బడంగ్‌పేట్: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, మన్నెగూడ ఎక్స్ రోడ్డులో స్థానికులతో గొడవ పడుతున్న మతిస్థిమితం లేన వ్యక్తి(38)ని పోలీసులు బడంగ్‌పేట పరిధిలోని నాదర్‌గుల్ మాతృదేవోభవ ఆశ్రమానికి అప్పగించారు. తన పేరు కరుణాకర్ అని బీఏ బీఈడీ పూర్తి చేసి టీచర్‌గా పనిచేస్తున్నట్లు ఆ వ్యక్తి చెబుతున్నాడు. ఇంగ్లిష్ బాగా మాట్లాడుతున్నాడని ఆశ్రమ నిర్వాహకులు గట్టు గిరి తెలిపారు. ఎవరైనా ఈ వ్యక్తిని గుర్తు పడితే ఆశ్రమంలో సంప్రదించాలని ఆయన కోరారు.

ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనుల పర్యవేక్షణ



రాచులూరులో పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న అధికారులు

కందుకూరు: మండలంలోని రాచులూరు, పులిమామిడి గ్రామాల్లో కమిషనర్ ఆఫ్ రూరల్ డెవలెప్‌మెంట్ శాఖ జాయింట్ కమిషనర్ ప్రదీప్‌శెట్టి, ఎస్‌బీఎంలు మురళీధర్, కృష్ణమూర్తి తదితరులు సోమవారం పర్యటించారు. ఈ నెల 4, 5 తేదీల్లో ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులను పరిశీలించడానికి ఎన్‌పవర్‌మెంట్ కేంద్ర బృందం మండలానికి రానుంది. ఇందులో భాగంగా ముందస్తుగా ఆయా గ్రామాల్లో ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులను సోమవారం వారు పర్యవేక్షించారు. పనులు జరిగిన తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వారి వెంట డీఆర్‌డీఓ పీడీ ఆర్.ప్రభాకర్, ఏపీడీ సక్రియనాయక్, ఎంపీడీఓ వెంకట్రాములు, ఏపీఓ రవీందర్‌రెడ్డి, రవి, రాజాబాబు తదితరులు ఉన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు విరాళం

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం చింతలపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు సర్పంచ్ కొప్పు మంజుల రూ.1.5 లక్షలు విరాళం అందించారు. చింతలపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కొప్పు మంజుల విరాళాన్ని అంబేడ్కర్ విగ్రహ కమిటీ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కొప్పు యాదయ్య, రాంరెడ్డి, కుమార్, యాదయ్య, అంబేడ్కర్ కమిటీ ఉపాధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి శ్రీను, నాయకులు నర్సింహ, జంగయ్య, రామకృష్ణ, కృష్ణయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ఆమనగల్లు: రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం ఆమనగల్లు మండలం శంకరకొండ తండాకు చెందిన నందినికి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద మంజూరైన రూ.1.5 లక్షల చెక్కును ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు అర్జున్‌రావ్, ఎంపీటీసీ లచ్చిరాంనాయక్, శంకరకొండ తండా ఉపసర్పంచ్ ప్రశాంత్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక నేతకు ఘన నివాళి

వనస్థలిపురం: వనస్థలిపురం ఎన్జీవోస్ కాలనీకి చెందిన భవన నిర్మాణ కార్మిక సంఘం మాజీ అధ్యక్షుడు సత్యనారాయణ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. సీఐటీయు జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్, జిల్లా ఉపాధ్యక్షుడు కీసరి నర్సిరెడ్డి, ఎల్‌బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య, సీపీఎం బీఎన్‌రెడ్డి నగర్ శాఖ కార్యదర్శి గణేష్‌గౌడ్‌లు సత్యనారాయణ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన మృతి సీఐటీయూ ఉద్యమానికి తీరనిలోటని, పేదలకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం జరిగిన పోరాటంలో ఆయన చురుకుగా పాల్గొన్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో స్థానిక యూనియన్ కార్యదర్శి ఆంజనేయులు పాల్గొన్నారు.

పోటెత్తిన భక్తజనం



కందుకూరు: గూడూరు వేంకటేశ్వర స్వామి సన్నిధిలో మంత్రి సబితారెడ్డి తదితరులు

ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం నియోజకవర్గంలోని ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే భక్తులు దేవాలయాలకు క్యూ కట్టారు. ఆలయాల ప్రధాన ద్వారాలను మూసేసి ఉత్తరం వైపు ప్రత్యేక మార్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ మార్గం ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకొని తరించారు. నిర్వాహకులు భక్తుల సంఖ్యకు తగినట్లు ఏర్పాట్లు చేశారు. స్వామివారి దర్శన అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. – సాక్షి నెట్‌వర్క్



మీర్‌పేట: జిల్లెలగూడ వెంకన్న ఆలయంలో దర్శనం కోసం భక్తుల క్యూ



పహాడీషరీఫ్: స్వామివారి దర్శనానికి బారులు తీరిన భక్తులు



మీర్‌పేట: వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సంజయ్ గోపాల్, కార్పొరేటర్ తదితరులు



పహాడీషరీఫ్: స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరిస్తున్న భక్తులు



తుక్కుగూడ: వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి సబితారెడ్డి



పహాడీషరీఫ్: స్వామివారి దర్శనానికి బారులు తీరిన భక్తులు



పహాడీషరీఫ్: పూజలో పాల్గొన్న కార్పొరేటర్ పవన్‌కుమార్ యాదవ్



తుక్కుగూడ: సామూహిక వ్రతాలు చేస్తున్న భక్తులు



తుక్కుగూడ: స్వామివారి దర్శనం క్యూలో ఉన్న భక్తులు

కాంగ్రెస్ నేతల ముందస్తు అరెస్టు



కందుకూరు పీఎస్‌లో కాంగ్రెస్ నాయకులు

కందుకూరు: సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా సోమవారం కందుకూరు మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పీఎస్‌కు తరలించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సభావత్ కృష్ణనాయక్, యూత్ అధ్యక్షుడు ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అఫ్జల్‌బేగ్, మైనార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ అజీజ్, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తల్లోజు వినోద్‌చారి, మైనార్టీ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు ఎండీ ఖాజామోహినుద్దీన్, యూత్ వర్కింగ్ ప్రెసిడెటంట్ కత్తుల వెంకటేష్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సభావత్ గణేష్‌నాయక్, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు నూకం సురేందర్, యూత్ జనరల్ సెక్రటరీ దంతోజు నర్సింహాచారి, ఉపాధ్యక్షుడు ఎండీ సల్మాన్, వరికుప్పల బాబు, బుక్క పాండు రంగారెడ్డి, ఆలేటి ప్రభాకర్, నయీమ్, ప్రవీణ్, మహేందర్‌రెడ్డి తదితరులను అరెస్టు చేశారు.

రాజకీయ లబ్ధి కోసమే అసత్య ఆరోపణలు



విద్యార్థులతో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నేతలు

పహాడీషరీఫ్: జల్‌పల్లి ప్రభుత్వ పాఠశాలకు మంత్రి సబితారెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తుంటే రాజకీయ లబ్ధి కోసం బీజేపీ అసత్య ఆరోపణలు చేస్తోందని బీఆర్‌ఎస్ జల్‌పల్లి మున్సిపాలిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు షేక్ జహంగీర్, యంజాల జనార్దన్ అన్నారు. సోమవారం పార్టీ నాయకులతో కలసి పాఠశాలను సందర్శించి విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.14లక్షలు కేటాయించారని, వంట గది, ఫ్లోరింగ్, స్టేజ్, మంచినీళ్ల ట్యాంక్, విద్యుత్ మరమ్మతులు కొనసాగుతున్నాయన్నారు. బీజేపీ నాయకుడు అందెల శ్రీరాములు యాదవ్ భోజనం సరిగ్గా పెట్టడం లేదని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. విద్యార్థులను బెదిరించి మరీ వ్యతిరేకంగా మాట్లాడించారన్నారు. కోట్లాది రూపాయలతో జల్‌పల్లి మున్సిపాలిటీని మంత్రి సబితారెడ్డి అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. రాజకీయంగా ఎదుర్కోలేకే ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా మహేశ్వరం గడ్డపై సబితమ్మ విజయాన్ని ఆపలేరన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగేష్, సత్తిరెడ్డి, గోపాల్ రెడ్డి, అనూష్ గౌడ్, జంగయ్య, నరేందర్, సత్తయ్య పాల్గొన్నారు.

మంత్రి సబితారెడ్డిని కలసిన కాలనీవాసులు



మంత్రి సబితారెడ్డికి నోటుపుస్తకాలు అందజేస్తున్న నాయకులు

మహేశ్వరం: మంత్రి సబితారెడ్డిని సోమవారం పట్టణ పరిధిలోని రాఘవనగర్ కాలనీ వాసులు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు, డిప్యూటీ మేయర్ టి.విక్రమ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మంత్రికి నూతన శుభాకాంక్షలు తెలిపారు. సబితారెడ్డితో కేక్ కట్ చేయించి అందరికీ పంచిపెట్టారు. అనంతరం విద్యార్థులకు అవసరమైన నోటు పుస్తకాలను మంత్రికి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, కాలనీ వాసులు వీ చంద్రశేఖర్‌రెడ్డి, అవినాష్, భాస్కర్, ప్రేమ్‌కుమార్, దత్తాత్రేయులు, వాసుదేవ్, మహేశ్, శ్రవణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాఘవనగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. రోడ్ నంబర్ 2, 3, 4లో వాటర్ పైప్‌లైన్ సమస్య ఉందని, అలాగే స్పీడ్ బ్రేకర్లు వేయాలని కోరారు. స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కాలనీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

అవయవ దానానికి ముందుకు రావాలి



రిజిస్ట్రేషన్ పత్రం అందుకుంటున్న సత్యంచారి

హస్తినాపురం: తెలంగాణ జీవన్‌దాన్ చేస్తున్న సేవలకు తమ జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్టు పూర్తి సహకారం అందిస్తూ అవయవ దానంపై ప్రజలకు ఉన్న అపోహలను నివృత్తి చేసేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. జయచంద్రారెడ్డి ట్రస్టు నిర్వహిస్తున్న అవయవ దానం కార్యక్రమంలో భాగంగా హస్తినాపురం డివిజన్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు ఆండోజు సత్యంచారి తన అవయవాలు దానం చేస్తున్నట్లు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఇందుకు సంబంధించిన పత్రాన్ని సోమవారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దంపతుల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ, అవయవ దానం చేసేందుకు అందరూ ముందుకు రావాల్సిన అవసరం ఉందని, అవయవ దానం చేసిన వారు తాము మరణిస్తూ మరికొందరికి ప్రాణ దానం చేసినవారు అవుతారన్నారు.

వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

హాజరైన మంత్రి సబితారెడ్డి



పూజలో పాల్గొని మంత్రి సబితారెడ్డి

మహేశ్వరం: స్వామియే శరణమయ్యప్ప నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. సోమవారం మండల కేంద్రంలోని శివగంగ రాజరాజేశ్వర ఆలయంలో బీఆర్‌ఎస్ పార్టీ యువ నాయకుడు కర్రోళ్ల శివలీల – చందు ముదిరాజ్ దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ, ఇరుముడి మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. గురు స్వాములు సత్యనారాయణ, శ్రీశైలం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు చేశారు. భక్తి గీతాలు ఆలపించారు. అనంతరం అయ్యప్ప భక్తులు పడిని కాల్చారు. ఈ వేడుకలో మంత్రి సబితారెడ్డి పాల్గొని పూజలు చేశారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అయ్యప్ప స్వామని వేడుకున్నారు. పూజా కార్యక్రమాలకు హాజరు కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. అనంతరం నిర్వాహకులు చందు ముదిరాజ్‌ను మంత్రి అభినందించారు. మాలధారులు మంత్రిని ఘనంగా సన్మానించారు. పూజల తర్వాత అయ్యప్ప స్వాములకు కర్రోళ్ల మంగమ్మ– దశరథ, బాను, హరికృష్ణ కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం ఇరుముడు కట్టుకొని శబరిమలకు తరలివెళ్లారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ సునితా నాయక్, ఆలయ కమిటీ చైర్మన్ నిమ్మగూడెం సుధీర్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ స్వర్ణగంటి ఆనందం, రైతు కమిటీ జిల్లా సభ్యులు కూన యాదయ్య, మహేశ్వరం సర్పంచ్ కర్రోళ్ల ప్రియాంక, మండల కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ అదిల్ అలీ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ అంబయ్య యాదవ్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజునాయక్, పార్టీ సీనియర్ నాయకులు చంద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి, రాజునాయక్, నవీన్, అంధ్యా నాయక్, కరుణాకర్‌రెడ్డి, బాల్‌రాజ్, ప్రభాకర్, బాలయ్య, గోపాల్ నాయక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు

రాజేంద్రనగర్: కులమత బేధాలకు అతీతంగా సమాజ చైతన్యానికి కృషి చేసిన వ్యక్తి సావిత్రీబాయి పూలే అని రాజేంద్రనగర్ సర్కిల్ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు రఘుగౌడ్ అన్నారు. మంగళవారం సంఘ సంస్కర్త, ఉపాధ్యాయురాలు, రచయిత్రి సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 8.30 గంటలకు రాజేంద్రనగర్ జూనియర్ కళాశాల ఆవరణలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బహుళ అంచెల సాగు లాభదాయకం

శంషాబాద్ రూరల్: లాభసాటి వ్యవసాయానికి బహుళ అంచెల సాగు దోహదపడుతుందని సాగు రూపకర్త ఆకాష్ చౌరాసియా అన్నారు. ముచ్చింతల్ సమీపంలోని స్వర్ణ భారత్ ట్రస్టు ఆవరణలో రైతు నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుళ అంచెల సాగు విధానంపై శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తక్కువ స్థలంలో ఎక్కువ రకాల పంటలను సాగు చేసుకోవడానికి బహుళ అంచెల సాగుతో సాధ్యపడుతుందన్నారు. దీర్ఘకాలిక పంటల్లో అంతర పంటలుగా స్వల్పకాలిక పంటలను సాగు చేసుకోవాలన్నారు. ఈ విధానంతో చీడపీడల నివారణతో పాటు మొక్కలకు సరైన పోషకాలు అందుతాయన్నారు. సేంద్రీయ పద్ధతిలో ఈ విధానంలో సాగు చేస్తే మంచి దిగుబడులు పొందవచ్చన్నారు. సన్న, చిన్నకారు రైతులే కాకుండా వంద గజాల విస్తీర్ణం పైగా ఉన్న స్థలాల్లో కూడా ఈ విధానంలో సాగు చేపట్టవచ్చన్నారు. కార్యక్రమంలో ట్రస్టు సీఈఓ డీవీఎస్.రావు, రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ యడ్లపల్లి వేంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్లలో కూరగాయల ధరలు (కిలో... రూపాయల్లో...) టమోటా 13, వంకాయ 35, బెండ 45, పచ్చిమిర్చి 45, కాకర 38, బీర 40, క్యాలీఫ్లవర్ 18, క్యాబేజీ 10, క్యారెట్ 19, దొండ 43, ఆలు 33, ఉల్లి 19, గోకర 45, దోస 28, సొర 13, పొట్ల 08, అరటి 09, చిక్కుడు 50, అర్వి 50, మునగ 105, చిలగడదుంప 21, బీట్‌రూట్ 23, కీర 20, ఫ్రెంచ్ బీన్స్ 35, కాప్సికమ్ 50. ఈ ధరలు మంగళవారం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

రాజ్యాంగ వ్యవస్థలో మార్పులు రావాలి

ఆత్మతత్వ సాధకుడు మంతెన శ్రీనివాసరావు



నిరసన వ్యక్తం చేస్తున్న మంతెన శ్రీనివాసరావు

హుడాకాంప్లెక్స్: రాజ్యాంగ వ్యవస్థలో సమూల మార్పులు రావాలని ఆత్మతత్వ సాధకుడు మంతెన శ్రీనివాసరావు అన్నారు. సోమవారం విజయవాడ జాతీయ రహదారిపై సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఎనిమిది రోజుల పాటు ప్రజాభిప్రాయం, సంతకాల సేకరణ చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ జీవన విధానం సులభంగా ఉండాలని, తదనుగుణంగా న్యాయ వ్యవస్థ, రాజ్యాంగం, పోలీసు వ్యవస్థలు ఉండాలని, మార్పు కోసం ప్రయత్నం చేయాలి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. మనిషి ఆదాయానికి తగిన విధంగా జీవనం సాగించే విధంగా బోధన ఉండాలని, ఆధ్యాత్మిక వేత్తల సహకారంతోనే సాధ్యమన్నారు. కోర్టుల్లో ఇచ్చే తీర్పులు సమాజానికి ఎంతవరకు ఉపయోగపడతాయో సమీక్ష చేయాలన్నారు. రాజ్యాంగ వ్యవస్థలో మార్పుల కోసం నిరసన ద్వారా ప్రయత్నం చేస్తున్నానని, సంతకాలు, ఫోన్ నెంబర్లు సేకరిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ముఖ్యమంత్రి దృష్టికి ఎల్బీనగర్ సమస్యలు



సీఎంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్‌బీనగర్: నూతన సంవత్సరం సందర్భంగా ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సీఎం కేసీఆర్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను సీఎం దృష్టి తీసుకెళ్లారు. ప్రధానంగా ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో రిజిస్ట్రేషన్ సమస్య పరిష్కారానికి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చొరవతో 118 జీఓ విడుదల చేశారని, దానిలో పలు సవరణలు చేయాలని సీఎంను సుధీర్‌రెడ్డి కోరారు. ఖాళీ స్థలాలు, గతంలో నోటరీ ద్వారా ఇళ్లను కొనుగోలు చేసిన వారికి రిజిస్ట్రేషన్ చేయాలని అన్నారు. గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్ స్థలంలో 3 వేల గజాలలో పోలీస్‌స్టేషన్, 12 వందల గజాలలో సబ్‌స్టేషన్, 3 వేల గజాలలో పార్క్, 5 వందల గజాలలో రిజర్వాయర్, 15 వందల గజాలలో ఫైర్ స్టేషన్ నిర్మాణానికి జీఓ విడుదల చేయాలని కోరారు.

ఉపాధి కల్పనే ‘ఐక్యత’ లక్ష్యం



రాఘవేందర్‌రెడ్డిని సన్మానించిన గ్రామస్తులు

ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి

కడ్తాల్: నియోజకవర్గ ప్రజలకు విద్యా, వైద్యం ఉపాధి కల్పనే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ పనిచేస్తుందని ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పల్లెచెలక తండాలో స్థానిక నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. గత పర్యటన సందర్భంగా గ్రామంలో హామీ ఇచ్చిన మేరకు మత్స్యసాద్ స్వామి ఆలయ నిర్మాణ పనులను ఫౌండేషన్ ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లోకేశ్, ఎంపీటీసీ రాములుగౌడ్, ఉపసర్పంచ్ సీతరాం, ఫిరోజ్‌నగర్ సర్పంచ్ జంగయ్య, నాయకులు శ్రీను, నవీన్, రమేశ్, మధు, మాజీ సర్పంచ్ శ్రీరాములు, ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.